న్యూస్-9 ®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
నిజామాబాద్
శుక్రవారం | 17 అక్టోబర్ | 2025 | పేజీలు - 04

# 21వ తేదీ నుంచి పోలీస్ అమరుల వారోత్సవ పోటీలు. –ఎస్పీ రాజేష్‌చంద్ర.

- ఎమ్మెల్సీ కవిత సమక్షంలో కామారెడ్డి,ఎల్లారెడ్డి నాయకులు తెలంగాణ జాగృతిలో చేరారు.
- హైదరాబాద్లో మంగళవారం వారికి కవిత కండువాలు వేసి సంస్థలోకి ఆహ్వానించారు.



కామారెడ్డి బ్యూరో అక్టోబర్ (న్యూస్ 9): కామారెడ్డి ఎస్పి పోలీస్ అమరుల వారోత్సవాల సందర్భంగా వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ రాజేష్ చంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 21 నుండి 31 వరకు జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారని తెలిపారు. జిల్లాకు చెందిన పోలీస్ అధికారులు విధి నిర్వహణలో తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేస్తూ ప్రజల భద్రతకు, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు విశేష సేవలు అందించారన్నారు. వారి త్యాగల ఫలితమే నేటి మన శాంతియుత భద్రతతో కూడిన సమాజమని తెలిపారు. కామారెడ్డి ఎస్పి విద్యార్థులకు పోటీలు..ఈ సందర్భంగా జిల్లాలో విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. అక్టోబర్ 21నుండి 28 వరకు తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర–విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండాలి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో పాల్గొనడానికి విద్యార్థులు https://forms.gle/jaWLdt2yhNrMpe3eA లో లాగిన్ అయి పేరు, విద్యార్హత ఇతర వివరాలు నమోదు చేయాలన్నారు. వ్యాసాన్ని పేపర్‌పై రాసి,దానిని ఫొటో లేదా పీడీఎఫ్ రూపంలో అప్‌లోడ్ చేయాలన్నారు. వ్యాస రచనలో గరిష్టంగా 500 పదాలు మాత్రమే ఉండాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులను జిల్లా పోలీస్ కార్యాలయంలో బహుమతులతో సత్కరించి, రాష్ట్రస్థాయికి ఎంపిక చేయబడతారని,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను చాటాలని సూచించా కమరెడ్డి ఎస్పీ ఫొటో అండ్ షార్ట్ఫిలిం పోటీలు.. అలాగే ఫొటో అండ్ షార్ట్ ఫిలిం పోటీ కూడా నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. విద్యార్థులు, ఇందులో యువత, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు పాల్గొనవచ్చన్నారు. పోలీసులు చేసిన సేవలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాల నివారణ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసుల సేవ వంటి అంశాలపై మూడునిమిషాల లోపు ఉన్న షార్ట్ ఫిల్మ్‌లు లేదా సమాజంలో పోలీసుల ప్రతిష్టను పెంపొందించే ఫొటోలు రూపొందించి అక్టోబర్ 23 తేదీలోపు కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫొటోలు (ప్రింట్ లేదా డిజిటల్), షార్ట్ ఫిల్మ్‌లు (పెన్ డ్రైవ్ రూపంలో) అందజేయాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన మూడు ఉత్తమ ఎంట్రీలకు బహుమతులు ప్రదానం చేయబడతాయని, వీరిలో ఉత్తములను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించబడుతుందని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల వీరత్వాన్ని స్మరించుకునే ఉద్దేశ్యంతో పోలీస్ కళా బృందం ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయిన్నారు.ప్రజలు, విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పాల్గొని, పోలీస్ అమరవీరుల త్యాగాలకు నివాళులర్పించాలని ఎస్పీ కోరారు. కామారెడ్డి ఎస్పి పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల వివరాలు ఈనెల 20 న బ్యానర్లు,హోర్డింగ్స్ ఏర్పాటు. 21న పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉదయం 8 గంటలకు అమరవీరుల దినోత్సవ కార్యక్రమం 22న కామారెడ్డి,24 న ఎల్లారెడ్డి, 25 న బాన్సువాడ డివిజన్లలో అమరవీరుల కుటుంబాలకు పరామర్శ 25న సైకిల్ ర్యాలీ 27న కామారెడ్డి, 28న ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌లలో ప్రజా అవసరాల సేకరణ 29న పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో మెగా రక్తదాన శిబిరం 30న ఓపెన్ హౌస్ కార్యక్రమం 31న క్యాండిల్ ర్యాలీ కార్యక్రమం ఉంటుందని ఎస్పీ తెలిపారు.

# రెవిన్యూ పెండింగ్ దరఖాస్తులను పరిష్క - రించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.




కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 16 (న్యూస్ 9): కామారెడ్డి జిల్లా యుద్ధ ప్రాతిపదికన రెవిన్యూ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పెండింగ్ లో ఉన్న భూ భారతీయ రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, సీఎం ప్రజావాణి, కలెక్టర్ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, వివిధ సర్టిఫికెట్ జారీ, ఇసుక, మట్టి అక్రమ రవాణా, ప్రభుత్వ భూముల సర్వే, రేషన్ కార్డుల పంపిణీ తదితర 16 అంశాలు రివ్యూ చేసి వాటి పరిష్కారానికి ఆదేశాలను చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అంశాలు అత్యధిక ప్రాధాన్యత కలిగి ఉంటాయని జిల్లాలో పెండింగ్లో ఉన్న రెవెన్యూ సమస్యలన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని అన్నారు. భూభారతి చట్టంననుసరించి నిర్వహించిన రెవెన్యూ సంస్థల ద్వారా స్వీకరించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని, ప్రభుత్వ ఆదేశాలు రాగానే సాదా బై నామాలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. కొత్తగా గ్రామపాలన అధికారులు కూడా వచ్చారు కాబట్టి మానవ వనరులకు ఇబ్బంది లేదని అన్నారు. అదేవిధంగా శిక్షణ లైసెన్స్ సర్వేయర్లు కూడా అందుబాటులో ఉన్నారు వారి సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. కులము, ఆదాయం ఇతర సర్టిఫికెట్లను నిర్ణీత సమయంలో గా ప్రజలకు అందించాలని అన్నారు. పెండింగ్లో ఉన్న కోర్టు కేసుల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ మండలాల్లో పెండింగ్లో ఉన్న రెవెన్యూ ఫారెస్ట్ భూముల వివాదాలను ఫారెస్ట్ అధికారులతో కలిసి పరిష్కరించాలని అన్నారు. కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులలో అత్యధిక దరఖాస్తులు రెవెన్యూ శాఖలోనే ఉన్నాయని వాటితోపాటు ముఖ్యమంత్రి ప్రజావాణి కార్య కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. ప్రభుత్వ భూముల సర్వే,అసైన్డ్ ల్యాండ్ సర్వే చేపట్టాలని,రేషన్ కార్డుల పంపిణీ కి చర్యలు తీసుకోవాలని,జిల్లాలో ఇసుక, మొరం అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, డిఆర్ఓ మధు మోహన్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, ఎడి సర్వే ల్యాండ్, అన్ని మండలాలతో తాసిల్దార్లు, కలెక్టరేట్ సూపరెంటిండెంట్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ పాల్ కరుల ను కలిసిన 13వ వార్డ్ ఇంచార్జ్ మొహమ్మద్ గౌస్.



కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 16 (న్యూస్ 9): కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో ఏఐసీసీ అబ్జర్వేషన్ మీటింగ్ నేడు శ్రీనివాస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మాజీ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచరం భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య అతిథిగా రాజ్ పాల్ కరుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొహమ్మద్ గౌస్ 13వ వార్డు యువ నాయకుడు ముఖ్య అతిథిగా వచ్చిన వారి తో కలసి కైలాష్ శ్రీనివాస్ రావు ను కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ ప్రెసిడెంట్ గా చేయాలని కోరారు. ఈ సందర్భంగా మొహమ్మద్ గౌస్ తో పాటు ఇస్మాయిల్, సిరాజ్, కబీర్, శివ, ఖుర్షీద్, రబ్బానీ ఇతరులు ఉన్నారు.

# పోలీస్ విధులపై విద్యార్థులకు అవగాహన.



నిజామాబాద్ బ్యూరో అక్టోబర్ 16 (న్యూస్ 9): బాల్కొండ మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో గురువారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జెడ్పీ హైస్కూల్‌తోపాటు కేజీబీవీ, మైనారిటీ గురుకుల పాఠశాలల విద్యార్థులకు పోలీసుల విధులు, ఆయుధాల వినియోగం, రికార్డుల నిర్వహణ, తదితర పోలీసు సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్‌హెచ్‌ఓ శైలేందర్ మాట్లాడుతూ.. ఓపెన్‌హౌస్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీసుల పనితీరు, ప్రజలకు అందించే సేవలు, సైబర్ నేరాల నివారణ పద్ధతులు, కమాండ్ కంట్రోల్ రూమ్, డయల్ 100, షీ టీమ్స్ వంటి సేవలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బట్టు రాజేశ్వర్, జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం ప్రశాంత్ కుమార్, వేల్పూర్ శ్రీనివాస్, కస్తూరిబా ఎస్ఓ భవాని, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నక్కల దాడిలో ఇద్దరికి గాయాలు.

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 16 (న్యూస్ 9): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లో పెద్ద కొడప్గల్ మండలంలోని పోచారం తండా,పోచారం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు నక్కల దాడిలో గాయపడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. పోచారం తండాకు చెందిన నారాయణ్, పోచారం గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్పై సోమవారం గ్రామ శివారులో నక్కలు దాడి చేసినట్లు వారు తెలిపారు. గాయపడిన వారిని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం బాన్సువాడకు తరలించారు.

# నేపాల్ అమ్మాయి.. కామారెడ్డి అబ్బాయి..



కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 16 (న్యూస్ 9): ఎల్లారెడ్డి ఎడారి దేశంలో ప్రేమించుకుని ఒకరికొకరు దగ్గరయ్యారు. దేశాలు వేరైనా మనసులు కలవడంతో పెళ్లి బంధంతో ఒక్కటయ్యారు. వివరాల్లోకి వెళితే.. కామారెడ్డి జిల్లా మహమ్మద్‌నగర్ మండలం తెల్లాపూర్‌కు చెందిన రవీందర్ ఐదేళ్లుగా దుబాయ్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో తాను పనిచేస్తున్న కార్యాలయంలోనే నేపాల్‌కు చెందిన యువతితో పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్తా ప్రేమగా మారింది.దేశాలు, సంప్రదాయాలు వేరైనా వారిద్దరు ఒక్కటి కావాలనుకున్నారు. ఇరువురు తమ ప్రేమను పెద్దల ముందుంచడంతో, పెద్దలూ ఓకే చెప్పారు.దీంతో గురువారం గ్రామంలో వేద మంత్రాల సాక్షిగా ఒక్కటయ్యారు. నూతన దంపతులను కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు, నాయకులు ఆశీర్వదించారు. భారతీయ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకోవడం ఆనందంగా ఉందని నవ వధువు సంతోషం వ్యక్తం చేసింది.

# కామారెడ్డి ఐఎంఏకు ఆల్ రౌండ్ బెస్ట్ బ్రాంచ్ అవార్డ్.

- ఐఎంఏ కార్యదర్శి అరవిందుకుమార్ గురువారం వివరాలు వెల్లడించారు.




కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 16 (న్యూస్ 9): కామారెడ్డి ఐఎంఏకు ఆల్ రౌండ్ బెస్ట్ బ్రాంచ్ అవార్డు లభించిందని ఐఎంఏ జిల్లా కార్యదర్శి డాక్టర్ అరవింద్ కుమార్ గౌడ్ తెలిపారు. తాము బహుళ రంగాల్లో రాణించామని అందుకే ఈ అవార్డు లభించిందని భావిస్తున్నట్టు తెలిపారు.సీపీడీ కార్యక్రమాలు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎయిడ్స్ నివారణ దిన,బాలికా దినోత్సవం, అగ్నిమాపక భద్రతా అవగాహనతో సహా అవగాహన ప్రచారాలు నిర్వహించామని, సంక్షోభ నిర్వహణ- ఆస్పత్రి అవాంతరాలు, రోగి-వైద్యుల సంఘర్షణల సమయంలో సమస్యలను పరిష్కరించడం, ఆరోగ్య సంరక్షణ సమస్యలపై కాలుష్య బోర్డుతో చురుకుగా పాల్గొనడం జరిగిందన్నారు.మహిళా వైద్యుల కోసం క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు సహా సమాజ సేవ-వరదల వల్ల ప్రభావితమైన ప్రజలకు ఆహారం,దుస్తుల దానం చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు శాఖ, టీజీఎంసీ అధికారులు, డీఎంహెచ్వో సాయంతో చట్టపరమైన, నైతిక సహకారాలు నకిలీ వైద్యుడిని అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించాయన్నారు. క్వాకరీకి వ్యతిరేకంగా తమ వైఖరిని పునరుద్ఘాటిస్తూ క్వాకరీ సమావేశంలో పాల్గొన్న రాజకీయ నాయకులను ఖండించడానికి ప్రెస్ మీట్ నిర్వహించడం ద్వారా బలమైన వైఖరిని తీసుకుందని తెలిపారు. తమ సీనియర్ వైద్యులు, గత అధ్యక్షులు, కార్యదర్శులు, ఎథిక్స్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ కిరణ్, స్పోర్ట్స్ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వేతన బకాయిలు చెల్లించాలని ఆస్పత్రి కార్మికుల ఆందోళన.



కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 16 (న్యూస్ 9): కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో పెండింగ్లో ఉన్న వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని బాన్సువాడ ఏరియా ఆస్పత్రిలో కార్మికులు డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆస్పత్రిలోని సానిటేషన్, పేషెంట్ కేర్ సెక్యూరిటీ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు గురువారం ఆస్పత్రి ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు.నాలుగు నెలలుగా వేతనాలు బకాయి చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దసరా, దీపావళి పండగల వేళ కుటుంబాలను పోషించడం కూడా కష్టంగా మారిందని, అప్పులు చేసి రోజువారీ ఖర్చులు వెళ్లదీసుకుంటున్నామని వారు తెలిపారు. మాకు వేతనాలు ఇవ్వకపోతే విధులు ఎలా నిర్వహించగలమని కార్మికులు ప్రశ్నించారు. ప్రభుత్వం, కాంట్రాక్ట్ ఏజెన్సీ తక్షణమే బకాయిలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# నోడల్ బాధ్యతలపై ప్రధానోపాధ్యాయులు హర్షం.



కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 16 (న్యూస్ 9): కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతలను నోడల్ ఆఫీసర్గా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు లకు అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవోకు విద్యాశాఖాధి కారులు మరియు ఉ పాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు గ్రీన్ బ్యాడ్జు ధరించి తెలంగాణ ప్రభుత్వానికి మద్దతుప్రకటించారు. ఎస్ జి టి ఉ పాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్ మాట్లాడుతూ, నోడల్ ఆఫీసర్ బాధ్యతల ను ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుల కు అప్పగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోని ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం స్వాగతిస్తోందన్నారు. అదేవిధంగా నెలకు ఒకసారి నిర్వహించే కాంప్లెక్స్ సమావేశాల బాధ్యతలను కూడా ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులకే అప్పగించాలన్నారు ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ఎస్ జి టి ఉపాధ్యా యులు ఐక్యంగా ఉద్యమించి ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు సాధిం చుకునేందుకు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపి, ఉపాధ్యాయులుసాయిరాం, చైతన్య, సత్యనారాయణ తదితరులు

# రాజ్యసభ సభ్యులు రాజ్ పాల్ ఖరోలా ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి.

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 16 (న్యూస్ 9): కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని శ్రీనివాస గార్డెన్స్ లో గురువారం జరిగిన సంఘటన్ సృజన్ అభియాన్ ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీకి చెందిన ఏఐసిసి పరిశీలకుడు, రాజ్యసభ సభ్యులు రాజ్ పాల్ ఖరోలా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాన్సువాడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,



కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదం మిగిల్చిన విషాదం.. నలుగురు మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి.

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 16 (న్యూస్ 9): కామారెడ్డి జంగంపల్లి 44వ జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతిచెందడం పలువురిని కలిచివేసింది. బాధితుల కుటుంబాల్లో విషాదం నింపింది. అయితే ఈ ప్రమాదంలో మృతదేహాలకు గురువారం జీజీహెచ్లో పోస్టుమార్టం పూర్తయ్యింది. తనచిన్న కుమారుడు జడ్సన్కు టీకా వేయించడం కోసం తండ్రి, ఇద్దరు పిల్లలతో కలిసి స్కూటీపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతదేహాలను కామారెడ్డి జీజీహెచ్లో పోస్టుమార్టం నిమిత్తం ఉంచగా గురువారం ఉదయం పోలీసులు పంచనామా పూర్తి చేసి పోస్టుమార్టంకు ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 12:30 వరకు నలుగురి మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి చేశారు. కామారెడ్డి రూరల్ సీఐ రామన్, భిక్కనూర్ ఎస్సై ఆంజనేయులు ఉదయం నుంచి పోస్టుమార్టం పూర్తయి మృతద్రహాలను తరలించే వరకు ఆస్పత్రి వద్దే ఉన్నారు. పోస్టుమార్టం పూర్తవగానే మృతదేహాలను తరలించే ప్రభుత్వ అంబులెన్సులో జస్లిన్, జోయల్ ప్రకాష్, జోయల్ జడ్సన్ మృతదేహాలను ఖమ్మంకు తరలించారు. ఆదిలాబాద్కు చెందిన బాలకిషన్ మృతదేహానికి కామారెడ్డిలో అతను ఉంటున్న చోటే



అంత్యక్రియలు చేసేందుకు తరలించారు. రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందిన ఘటన తెలుసుకున్న పాస్టర్లు, ఇతరులు పెద్దఎత్తున జిల్లా ఆస్పత్రికి చేరుకున్నారు. మృతుల బంధువుల రోదనలతో ఆస్పత్రి ఆవరణ విషాదంతో నిండిపోయింది. భార్య, పిల్లల మృతితో జస్లిన్ భర్త ప్రకాష్ రోదన అందరిని కలిచివేసింది. అయితే జస్లిన్కు చెల్లెలు ఉన్నట్టుగా తెలిసింది. ప్రస్తుతం ఢిల్లీలో చదువుకుంటున్న ఆమె తండ్రి, అక్క, ఆమె పిల్లల మృతి విషయం తెలుసుకుని కామారెడ్డికి చేరుకుంది. తల్లిదండ్రులిద్దరు మృతి చెందడం, అండగా నిలుస్తుందనుకున్న అక్క కూడా మృతి చెందడంతో ఆమె ఎవరూ లేని అనాధగా మారిందని బంధువులు రోదించారు.

# స్వర్గీయ డాక్టర్. జాల. బాపురెడ్డి ఘనంగా నివాళులు అర్పించి ఉద్యమకారులు.

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 16 (న్యూస్ 9): బాన్సువాడ పట్టణంలో స్వరాష్టం కొరకు 1969 విద్యార్థి దశ నుండి మొదలుకొని తెలంగాణ రాష్ట్రము వచ్చేవరకు పోరాటాలు చేసినటువంటి గొప్ప మనసున్న నాయకులు స్వర్గీయ డాక్టర్. జాల బాపు రెడ్డి మనకు దూరమై నేటికీ 1 సం అయినది కావున వారు చేసిన త్యాగాలు ఈ రోజు కూడ మా ఉద్యమకారుల మదిలో వున్నవి కావున బాపురెడ్డి ఈ రోజు గురువారం మధ్యాహ్నం 12:00 గం. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు గణ నివాళులు అర్పించి 1:00 గంటలకు స్థానిక బాన్స్ వాడ అయ్యప్ప దేవాలయంలో అన్న దాన కార్యక్రమం నిర్వయించడం





జరిగింది ఇట్టి కార్యక్రమం లో బాపు రెడ్డి మిత్రబృందం డాక్టర్. బాబు సిందే, నార్ల రత్న కుమార్, సాగర్ సిందే, కొత్త కొండ భాస్కర్ మరియు టి యు ఎఫ్ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉడుత గంగాధర్ గుప్త మరియు జిల్లా మీడియా కన్వినర్ దండు విజయ్, బాన్సువాడ మండల అధ్యక్షులు గంజివార్, చందు మరియు కార్యవర్గ సభ్యులు భాస్కర్ గౌడ్, కాల్వ శ్యామ్, అగ్లవే రాజు, కృష్ణ, గంగారాం, హన్మాండ్లు, బాన్సువాడ మండల ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న బీసీ సంఘాల జేఏసీ బంద్ పిలుపుకు పి.డి.ఎస్.యు.

## - టి.ఎస్.పి,టి ఎన్ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం.



కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 16 (న్యూస్ 9): బాన్సువాడ పట్టణంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు,పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ఎన్.బాల్ రాజ్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు, పుట్ట భాస్కర్, టి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ లు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఈనెల 18వ తేదీ బంద్ కార్యక్రమానికి మద్దతు తెలియజేస్తుంది. సామాజిక న్యాయం సకల రంగాల్లో న్యాయం జరగాలని మేము ఎంత మందిమో, మాకు అంత వాటా జనాభా ప్రకారం ప్రతి ఒక్కరికి రావాలని విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో శాసన రంగాల్లో ప్రతి ఒక్కరి వాటాను ఎవరికి వారు పంచాలని అభిప్రాయాన్ని రాష్ట్ర కమిటీ భావిస్తుంది వారి న్యాయమైన డిమాండ్ స్థానిక సంస్థల్లో బీసీలు134 ఉపకులాల ఉన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లు ప్రకటించిన విషయం తెలిసిందే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థలో ఎన్నికలో సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి రిజర్వేషన్లను అమలు చేయడం జరిగింది, కానీ నోటి కాడి ముద్దను లాగేసుకున్న అగ్రవర్ణాలు,రెడ్డి జాగృతి తరపున మాధవరెడ్డి హైకోర్టులో కేసు వేసినందున హైకోర్టు స్టే విధించింది, అగ్రవర్ణాలు బీసీలకు మోసం చేసే కుట్ర ఏదైతే జరుగుతుందో దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన బీసీ సంఘాల జేఏసీ ఏదైతే బందుకు పిలుపును ఇచ్చిందో దాన్ని విద్యార్థి సంఘాలుగా జిల్లావ్యాప్తంగా పాల్గొని మద్దతు తెలియజేయాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ప్రకాష్, శ్రీకాంత్, రాజు, సాయికుమార్, రాజేందర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.